క్లుప్తంగా

నేడు పెన్షన్ల పంపిణీ

నాదెండ్ల: మండలంలోని పదహారు సచివాలయాల పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక-సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ ఆదివారం నుంచి చేయనున్నట్లు ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్ చెప్పారు. 16 సచివాలయాల పరిధిలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు 9741 మందికి గాను రూ.2,68,68,500లు 5వ తేదీ వరకూ వలంటీర్ల సాయంతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ద్వారా వలంటీర్లకు పెన్షన్ నగదు అందించారు.

స్వామినాథన్‌కు ఘన నివాళి

నరసరావుపేట ఈస్ట్: పల్నాడురోడ్డులోని శాఖా గ్రంథాలయంలో శనివారం సాయంత్రం శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో భారత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్‌కు ఘనంగా నివాళులర్పించారు. దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి, శ్రీనరసరావుపేట కళావేదిక వ్యవస్థాపకుడు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, రంగస్థలి అధ్యక్షుడు షేక్.బాజీ, ఇన్‌చార్జి లైబ్రేరియన్ ఏసుబాబు, ఈపూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాగులో కొట్టుకుపోయి పశువుల కాపరి మృతి

చిలకలూరిపేటటౌన్: వాగు ఉధృతికి వాగులో కొట్టుకొని పోయి పశువుల కాపరి మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొప్పూడి గ్రామానికి చెందిన తుమ్మల అనిల్ కుమార్ (43) పశువులు కాసుకుంటూ జీవిస్తుంటాడు. ఈ నెల 27వ తేదీ పశువుల తోలుకొని సమీపంలోని ఓగేరువాగుకు తీసుకువెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఓగేరు వాగు వద్దన మృతి చెంది కనిపించాడు. మృతుడికి ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శావల్యాపురంలో కలర్స్ డే

శావల్యాపురం: స్థానిక శ్రీరామా పబ్లిక్ స్కూల్లో ప్రీప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.రత్నకుమారి శనివారం తెలిపారు. ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు రంగులను పరిచయం చేయటం దాని విశిష్టత గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టరు కె.వి.ఆర్.అజిత్‌చంద్ ఉపాధ్యాయులు మస్తాన్ బీ, మనీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం విశాఖపట్నం నుంచి తమిళనాడుకు రాళ్లలోడుతో వెళ్తున్న లారీ యడ్లపాడు గ్రామం హైవే వంతెన వద్ద షడన్ బ్రేక్ వేశాడు. దీంతో అదే మార్గంలో వస్తున్న పాలట్యాంకర్ వెనుక నుంచి రాళ్లలోడు లారీని బలంగా ఢీకొంది. దీంతో పాలట్యాంకర్ ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. నుజ్జునుజ్జయిన క్యాబిన్‌లోనే డ్రైవర్ ఇరుక్కుపోయి మృతి చెందాడు. మృతుడు కృష్ణాజిల్లా చల్లపల్లి గ్రామానికి ఎం వెంకటేశ్వర రావు (25)గా గుర్తించారు. అయితే ప్రమాదం జరిగిన తర్వాత రాళ్లలోడు లారీ ఆపకుండా వెళ్లడంతో సమాచారం అందుకున్న హైవే పెట్రొలింగ్ సిబ్బంది వెంటపడి నాదెండ్ల మండలం గణపవరం వద్ద వాహనాన్ని పట్టుకుని స్టేషన్‌కు తరలించారు.

వినుకొండలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం

వినుకొండ(నూజెండ్ల): స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్తమాసు శివ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రజాక్ పాల్గొన్నారు.

చీకటీగలపాలెంలో...

వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఎంఆర్‌సీ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కపలవాయికి అవార్డు

నరసరావుపేట: బంగారు, వెండి వ్యాపార రంగంలో అందించిన సేవలకుగాను ఏపీ బులియన్ గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్‌కు గోల్డెన్ ఐకాన్ అవార్డు అందజేశారు. ఆయన స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. చెన్నై ట్రేడ్ సెంటర్‌లో యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో దేశంలోనే బీ టు బీ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి శుక్రవారం హాజరైన విజయకుమార్‌కు ఈ అవార్డు అందజేశారు. దక్షిణ భారత నగల ప్రదర్శనకు కేంద్రంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అవార్డు గ్రహీత విజయకుమార్‌ను వ్యాపారులు అభినందించారు.



ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



కారుచోలలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం



కారుచోలలో క్యాంపునకు హాజరైన జనం

వినుకొండ(నూజెండ్ల): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్‌పీ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారిని గుర్తించి మూడు దశల్లో పరీక్షలు నిర్వహించి వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్ట్ పేరుతో స్థానిక నాయకులను విమర్శించడం పరిపాటిగా మారిందని, చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో వందల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని, తప్పు చేస్తే చట్టం ఎవరైనా సమానామేనని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వినుకొండను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీరాములు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తెల్లాకు రాజేష్‌ఖన్నా, కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, పాపసాని బ్రహ్మయ్య, సానాల పుల్లయ్య, ఎంఎస్‌కే బాషా, రెడ్డి నాగపద్మ, రామిరెడ్డి, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, చాపలమడుగు సైదా, వార్డు ఇన్‌చార్జి పోలూరి అర్చనామూర్తి, వైద్యులు సాయిప్రేమ్, అనూష, కౌశిక్, ప్రవీణ్‌లతో పాటు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించటానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతోగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం మండలంలోని కనమర్లపూడి గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ క్లీనిక్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వైద్య శిబిరాలను స్వయంగా పరిశీలించి వైద్యులకు పలు రకాల సూచనలు చేశారు. వైద్యశిబిరంలో 105 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు బీపీ, షుగర్, ఎయిడ్స్, మూత్ర, కామెర్లు, కళ్ళు, ఈసీజీ, శ్వాసకోశ వ్యాధుల హెచ్‌పీ శాతం తదితరవన్నీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వైద్యులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సత్కరించారు. ఈ శిబిరంలో 310 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు 1826 మంది చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ ముట్లూరి మరియమ్మ, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు, మండల ప్రత్యేక అధికారి యం.వెంకటరెడ్డి, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, వైద్యాధికారులు వేముల వెంకట భాస్కర్, ఆర్.రాధాకృష్ణన్, పి.సింధుజ, చాంద్‌బాషు, వంశీనాథ్, ఆరోగ్య కార్యకర్త దాసరి రాజ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ పృధ్వీరాణి, వైఎస్సార్ సీపీ నాయకులు తన్నీరు అంకారావు, బోడెపూడి వెంకటేశ్వర్లు, ఆదాం, వీఆర్వో ఉప్పుటూరి చిన మంగయ్య, కార్యదర్శి మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరి మేలు కోరే ముఖ్యమంత్రికి అండగా నిలవాలి:

యడ్లపాడు: వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిందని ఎంపీపీ పిడతల ఝాన్సీ చెప్పారు. మండలంలోని కారుచోల గ్రామం జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని శనివారం చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం వీరారెడ్డితో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ముందుగా క్యాంపు వచ్చిన రోగులకు ఆరోగ్య విషయాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రత్యేక శ్రద్ధతో దీనిని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీపథకం పేదలకు ఎంతగానో ప్రయోజనాన్ని చేకూర్చేవిధంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని అందరికీ మేలు చేస్తున్న జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఓపీ రిజిస్ట్రేషన్లు నమోదు చేసి యడ్లపాడు పీహెచ్‌సీ వైద్యులు గోపీనాయక్, సంతోష్, ఎం.ప్రభాకర రావు, నజీర్, పూజిత, జి.సుందర్ రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి వివిధ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మొత్తం 302 మంది రోగుల్ని పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరిలో మెరుగైన చికిత్స కోసం 22 మందికి పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రాధారాణి, ఎంపీడీవో వై.హనుమారెడ్డి, సర్పంచ్ జాజుల నారాయణమ్మ, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంకురాత్రిపాడులో..

నాదెండ్ల: రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా సుఖసంతోషాలతో ఉండాలనేదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని ఎంపీపీ తలతోటిరాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. మండలంలోని సంకురాత్రిపాడు ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. సర్పంచ్ జెట్టి నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాదెండ్ల, గణపవరం పీహెచ్‌సీల వైద్యులు ప్రియాంక, సాయిశ్వేత, ఎల్ ప్రసాద్‌నాయక్‌తో పాటూ కాటూరి మెడికల్‌వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ వనిత, జనరల్ మెడిసన్ వైద్యులు శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 315 మందికి 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులు ఉచితంగా అందించారు. వీటితో పాటూ ఈసీజీ, వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు.

కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. 9 మంది వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి ఎంపికైనందున వారికి టోకెన్లు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ఆవశ్యకత, పలు ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేకాధికారి బీజే బెన్ని, ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షుడు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, నాయకులు



కారుచోలలో జేఏఎస్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎంపీపీ ఝాన్సీ

మద్దూరి కోటిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, నాయకులు జెట్టి బొల్లయ్య, పటాబందుల శివమాణిక్యాలు, వీరాస్వామి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్రీస్తురాజు, బత్తుల సీతారామిరెడ్డి, అల్లడి రవికుమార్, సింగారెడ్డి కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు సుందరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో..



బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



రేమిడిచర్లలో సురక్ష కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు

బొల్లాపల్లి: ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ బత్తి రాములు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా రేమిడిచర్ల సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. గ్రామంలోని పాఠశాలల్లో ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో అత్యుత్తమ సేవలతో పాటు పట్టణాలకు వెళ్లి సరైన చికిత్స పొందలేని వారికి ఈ పథకం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో 480 మందికి వైద్య చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 14 మందికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీలో భాగంగా కార్పొరేట్ హాస్పటళ్ళకు వైద్య సేవల నిమిత్తం సిఫార్సు చేశారు. ఈ పథకం వలన ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని మండల ప్రత్యేక అధికారి ఎస్.ఓబులనాయుడు అన్నారు. గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి మంచి ఆదరణ లభించిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో వైద్యులు వీర నరేష్, శంకర్‌నారాయణ, సాయివినూత్న, పి.కృష్ణానాయక్‌లతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు కెఎల్ఎన్ రావు, హారికరెడ్డి, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.బ్రహ్మానాయక్, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ డి.గోవిందునాయక్, ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీ బాషా, ఆర్. కృష్ణానాయక్, వై.శ్రీనివాసరెడ్డి, ఎ. నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష క్యాంపులను ఉపయోగించుకోండి

ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట: రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను నీరుగార్చితే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వేలకోట్లు ఖర్చు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజుల పాటు ఐదుఫేజ్‌లుగా నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరి ఆరోగ్యసమస్యను గుర్తించి సచివాలయ పరిధిలో ఒక క్యాంపు నిర్వహిస్తారన్నారు. ఇద్దరు ప్రత్యేక వైద్యనిపుణులచే పరీక్షలు చేయిస్తారని, ఆ రోగం వారి పరిధి దాటితే వెంటనే రిఫరల్ హాస్పిటళ్లైన ఏరియా, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్లకు పంపిస్తారన్నారు. వారి అనారోగ్య సమస్య తీరేంతవరకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. క్యాంపులో ఏడు రకాల పరీక్షలు రక్తహీనత, బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యు, క్షయ పరీక్షలాంటివి చేస్తారని,, 107 రకాల మందులు అందుబాటులో ఉంచారన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్యానికి రక్షణ బాధ్యత తీసుకొని నిర్వహించటం చాలా గొప్పవిషయమన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఒక క్యాంపు నిర్వహిస్తారన్నారు. పట్టణంలో ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో క్యాంపు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ వైద్యంపై ఒక నమ్మకం తీసుకొస్తారన్నారు. గతంలో ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, పరీక్షలు ఉండవనే నానుడి ఉండేదన్నారు. ఇప్పుడా పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 53,480 వైద్య పోస్టులను భర్తీచేసిందన్నారు. వీటిలో 4,324 ప్రత్యేక వైద్య నిపుణులు, 2475 ఎంబీబీఎస్ డాక్టర్ల పోస్టులు భర్తీచేసిందన్నారు. ప్రతి పీహెచ్‌సీలో 14మంది సిబ్బందిని నియమించిందన్నారు. ఏరియా హాస్పిటల్‌లో గతంలో పది మంది ఉండే డాక్టర్ల స్థానంలో ఇప్పుడు 35 మంది డాక్టర్లు, 100 మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా జూలై 2023లో డెహ్రాడూన్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చింతన్‌శిబిరం నిర్వహించారన్నారు. దీనిలో దేశవ్యాప్తంగా 61 శాతం ప్రత్యేక వైద్య నిపుణులు, స్టాఫ్ నర్సులు 27శాతం ఖాళీగా ఉన్నాయని గుర్తిస్తే మన రాష్ట్రంలో 3.9శాతం, నర్సులు వందకు వందశాతం భర్తీచేయటం జరిగిందన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా వైద్యం పై దృష్టిపెట్టిందో అర్థమౌతుందన్నారు. ఇదే టీడీపీ హయాంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఎలుకుల కొరికి పదిరోజుల పసికందు చనిపోతే షేమ్ ఆంధ్రా అని జాతీయ మీడియా కవర్ చేసిందన్నారు. అలాంటి పరిస్థితిలో చంద్రబాబునాయుడు వైద్యాన్ని వదిలేసి వెళితే ఇప్పుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిచేసి ప్రజల్లోకి తీసుకెళుతున్నారన్నారు. ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించి 5వేలమంది ప్రత్యేక వైద్య నిపుణులచే పనిచేస్తున్నారన్నారు. ఈరోజు సురక్ష క్యాంపులో నిర్వహించిన 75 రిఫరల్ కేసులు నమోదు చేయబడ్డాయని చెప్పారు.

ఈపూరు మండలంలో...

ఈపూరు: మండలంలోని కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండ్రముట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ శనివారం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 510 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డి.గీతాంజలి, మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి తనిఖీ చేసి సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ క్యాంప్‌లో డాక్టర్ సాత్విక్, డాక్టర్ రాంబాబు, కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు, ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షమీమా పాల్గొని వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుచ్చయ్య, గోలి వెంకటేశ్వర్లు, సాంబయ్య, ఎంపీడీవో రంగనాయకులు, తహసీల్దార్ సుధాకర్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌పీహెచ్‌వో, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

స్మార్ట్ ఐసీయూతో కార్పొరేట్ వైద్యం



స్మార్ట్ ఐసీయూ ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

- మంత్రి విడదల రజిని
- చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రిలో స్మార్ట్ ఐసీయూ ప్రారంభం

చిలకలూరిపేట: జగనన్న సంకల్పానికి కార్పొరేట్ ఆసుపత్రుల సహకారం తోడైతే అద్భుతాలు చేయవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రిలో రూ. 20లక్షల వ్యయంతో గుంటూరులోని శ్రీ ఆసుపత్రి సహకారంతో స్మార్ట్ ఐసీయూను ఏర్పాటు చేశారు. స్మార్ట్ సదుపాయాలతో కెమెరా, ప్రత్యేక యాప్, రోగులను 24 గంటలు వీడియో ద్వారా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. రోగి ఆరోగ్య పరిస్థితి అదుపుతప్పే సమయంలో అప్రమత్తం చేయడం లాంటి ఆధునిక ఫీచర్లతో ఐసీయూ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ విభాగాన్ని మంత్రి విడదల రజిని శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పేదలకు మరింత నాణ్యంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఈ స్మార్ట్ ఐసీయూ ఉపయోగపడుతుందని తెలిపారు. ఏడాదికి రూ.20 లక్షల వరకు ఈ ఐసీయూ నిర్వహణకు ఖర్చు అవుతుందని, ఈ మొత్తాన్ని శ్రీ ఆసుపత్రి వారే భరించేందుకు ముందుకు రావటం శుభ పరిణామమన్నారు. అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేయబడిన స్మార్ట్ ఐసీయూ ద్వారా అనారోగ్యంతో ఉన్న పేషెంట్ల పరిస్థితిని ప్రతి నిమిషం క్రిటికల్ కేర్ వైద్యులకు అనుసంధానం చేయడం ద్వారా రోగుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచటానికి సహాయపడుతుందన్నారు. పేషెంటు ఎమర్జన్సీ గదిలోకి వచ్చిన వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి, బీపీ, పల్స్, ఆక్సిజన్ సాచురేషన్ వంటివి వెంటనే అనుసంధానించటంతో పర్యవేక్షణలో ఉన్న డాక్టర్లకు సమాచారం అందుతుందన్నారు. దీంతో సూపర్ స్పెషలిస్టు, క్రిటికల్ కేర్ డాక్టర్ల సేవలు రోగులకు లభిస్తాయని వెల్లడించారు. అనంతరం డాక్టర్ కె.కళ్యాణచక్రవర్తిని సన్మానించారు. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరేందిర ప్రసాద్, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, డీఎంహెచ్‌వో డాక్టర్ రవికుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీవీ రంగారావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేవీ లక్ష్మీకుమారి, డాక్టర్ ఎన్ మోజెస్ కుమార్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురం సర్పంచ్ హఠాన్మరణం



శావల్యాపురం: స్థానిక గ్రామ సర్పంచ్ రాపూరి వెంకాయమ్మ (30) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కాలనీకి వచ్చి సర్పంచ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ వెంకాయమ్మ అకాల మృతి చాలా బాధాకరమన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ పరంగా ఆర్థికంగా తనవంతు సహకారం అందిస్తామన్నారు. సర్పంచ్ మృతితో ఎస్టీ కాలనీ శోకసంద్రంలో మునిగిపోయింది. నివాళులు అర్పించిన వారిలో ఉపసర్పంచ్ యాగసిరి చెన్నమ్మ ఏసురాజు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్. గ్రామ పార్టీ అధ్యక్షులు దేవనబోయిన వీర నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టేటి రవి, కొణతం ఏరుకలరెడ్డి, జవంగుల బాబు, మదార్, పొట్టిపాటి శ్రీను, ముట్లూరి సత్యం, కాలనీ వాసులు ఉన్నారు.

రెండు లడ్డూల వేలం రూ.4.30 లక్షలు



రొంపిచర్ల: స్థానిక బీసీ కాలనీలో వడియరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శనివారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో గత 14 ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. వినాయకుని పందిట్లో ఏర్పాటు చేసిన 11 కేజీల లడ్డూ ప్రసాదాన్ని ఆ గ్రామానికి చెందిన బండారు శ్రీను రూ.2.50 వేల రూపాయలకు వేలంలో పాడుకోగా, 9 కేజీల లడ్డూ ప్రసాదాన్ని అచ్చి గోపాలకృష్ణ రూ.1.80 వేల రూపాయలకు పాడుకున్నారు. వినాయకుని విగ్రహానికి మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

ఎంపీడీవో కార్యాలయ ఏఓకు సన్మానం

ఈపూరు: మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఎంపీడీవో కార్యాలయ ఏవోగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్. వెంకటరవిని శనివారం పంచాయతీ రాజ్ అసోసియేషన్ ఈపూరు, వినుకొండ యూనిట్ తరపున ఘనంగా సత్కరించారు. సీనియర్ అసిస్టెంట్ ప్రజలకు మెరుగైన సేవలు అందించి కార్యాలయ ఏవోగా పదోన్నతిపై బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శాకమూరి బుచ్చయ్య, అసోసియేషన్ సభ్యులు బి.కృష్ణ, డి.ఎ.లింకన్, వి.పవన్, ఎన్. శ్రీను, కార్యాలయ సిబ్బంది జి. లింగయ్య, పి. రవికుమార్, గ్రామసచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.